జగనన్నతోనే మహిళా సాధికారత

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి
- 250 మంది మహిళలు వైఎస్సార్‌సీపీలోకి చేరిక




మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, మహిళలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: సీఎం వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డి మహిళా సాధికారతకు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణంలోని 1వ వార్డు నుంచి 20వార్డులకు చెందిన 250 మంది మహిళలు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఎమ్మెల్యే వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకంలోనూ మహిళలకు పెద్దపీట వేశారన్నారు. పేదలకు చదువల భారం పడకుండా ఉండేందుకు అమ్మ ఒడి పథకం ద్వారా ఏటా పిల్లల్ని బడులకు పంపే తల్లుల ఖాతాలలో రూ.15 వేలు జమ చేస్తున్నారన్నారు. 45ఏళ్ల నిండిన ప్రతి మహిళ ఖాతాలో రూ.18 వేల ఆర్థిక సాయాన్ని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహిళలకు అందిస్తున్నట్లు తెలిపారు. డ్వాక్రా మహిళలకు గతంలో చంద్రబాబు రుణమాఫీ పేరుతో మోసం చేస్తే జగనన్న ఇచ్చిన మాట ప్రకారం వైఎస్సార్ ఆసరా ద్వారా ఏటా రుణమాఫీ నిధులను జమ చేశాన్నారు. స్థానిక సంస్థలతో పాటు, నామినేటెడ్, కార్పొరేషన్ల పదవులలో మహిళలకు పెద్ద పీట వేసిన ఏకైక నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. మహిళలంతా ఏకతాటిపై నిలిచి రానున్న ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందన్నారు. వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు కాంతమ్మ, నేతలు రుక్సానా, గంగాభవాని, మీనాక్షి, గోవిందమ్మ పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం



ఫ్యాను గుర్తుకు ఓటేయాలని మహిళను కోరుతున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

ముదిగుబ్బ: ముదిగుబ్బలోని 7,8,9,10 వార్డుల్లో మంగళవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ఆయన ప్రజలను కోరారు. ప్రస్తుత పథకాలతో పాటు మరిన్ని రావాలంటే జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని ఆయన కోరారు. సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి నారాయణరెడ్డి, మండల కన్వీనర్ సీవీ నారాయణరెడ్డి, నాయకులు చంద్రాయుడు, వెంకటేశ్వర్‌రెడ్డి, భాస్కర్, కసిరెడ్డి కృష్ణారెడ్డి, కిరణ్‌మోహన్‌రెడ్డి, లోకేశ్వర్‌రెడ్డి, రామకృష్ణ, కుల్లాయప్ప, మునిచంద్ర, శ్రావణ్, లక్ష్మిదేవి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

నల్లమాడ: ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి బుధవారం ఉదయం 8 గంటలకు నల్లమాడ మండలం కుటాలపల్లిలో పర్యటిస్తారని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఉదయం 9 గంటలకు కొత్తచెరువు మండలం బండ్లపల్లిలో ఆర్‌బీకే, వెల్‌నెస్ కేంద్రాలను, 9–30 గంటలకు బైరాపురంలో సచివాలయం, ఆర్‌బీకే, వెల్‌నెస్ సెంటర్, 10–30 గంటలకు ఓడీ చెరువు మండలం కొండకమర్లలో 1, 2వ సచివాలయాలు, ఒకటో ఆర్‌బీకే, 11–30 గంటలకు అల్లాపల్లిలో పీఏసీఎస్ గోడౌన్‌ను ఎమ్మెల్యే ప్రారంభిస్తారన్నారు. మధ్యాహ్నం ఇన్‌పుట్ సబ్సిడీ విడుదలపై కలెక్టరేట్‌లో జరిగే వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొంటారన్నారు. సాయంత్రం 4 గంటలకు నల్లమాడ మండలం చారుపల్లిలో రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ప్రారంభిస్తారని వివరించాయి.

గడ్డివామి దగ్ధం

పుట్టపర్తి రూరల్: ఎనుములపల్లిలో మంగళవారం అగ్ని ప్రమాదంలో గడ్డివామి దగ్ధమైంది. వివరాలు.. గ్రామానికి చెందిన రైతు రామచంద్ర గడ్డివామిలో మంటలు చెలరేగాయి. స్థానికులు మంటలు ఆర్పేందుకు యత్నించినా ఫలితం లేకపోయింది. దాదాపు రూ.30 వేలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు.

మాజీ సర్పంచు మృతి

నల్లచెరువు: జోగన్నపేట గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు(70) అనారోగ్యంతో అనంతపురం ఆసుపత్రిలో మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి గ్రామానికి విచ్చేసి శ్రీనివాసులు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

బెంగళూరు వెళ్లి పింఛన్ అందజేత



తిమ్మన్నకు పింఛన్ సొమ్ము అందిస్తున్న వలంటీర్ రాజశేఖర్

తాడిమర్రి: భీమరాయునిపేటకు చెందిన వలంటీర్ దుండగుల రాజశేఖర్ మంగళవారం బెంగళూరు వెళ్లి పింఛన్ అందించాడు. గ్రామానికి చెందిన కుంచపు తిమ్మన్న (70) షుగర్‌తో బెంగళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సమాచారం అందుకున్న వలంటీర్ అక్కడికెళ్లి పింఛన్ సొమ్ము రూ.3 వేలు అందజేశాడు. దీంతో వృద్ధుడు సీఎం జగన్, వలంటీర్‌కు కృతజ్ఞతలు తెలియజేశాడు.

ఘనంగా సరస్వతీ పూజ

గాండ్లపెంట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ప్రధానోపాధ్యాయురాలు మధురాంబ ఆధ్వర్యంలో మంగళవారం సరస్వతీ పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరుకున్నారు. అనంతరం ఎంఈఓలు కృష్ణానాయక్, శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయురాలు మధురాంబకు విద్యార్థులు నమస్కరించి, దీవెనలు అందుకున్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



మృతునికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం రూరల్: గొళ్లపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎర్రగుంట ఆదినారాయణరెడ్డి (55) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గ్రామానికి చేరుకొని ఆదినారాయణరెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. సీనియర్ నాయకులు బడన్నపల్లి కేశవరెడ్డి, చిగిచెర్ల శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

ముగిసిన అన్నదాన కార్యక్రమం

బత్తలపల్లి: స్థానిక లలితా త్రిపుర సుందరి సమేతా ఓంకారేశ్వరుని ఆలయంలో ఆలయ శాశ్వత ధర్మకర్తలు, ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, జెడ్పీటీసీ కోటి సుధ ఆధ్వర్యంలో గత నెల 1న ప్రారంభమైన అన్నదాన కార్యక్రమంలో మంగళవారం ముగిసింది. ఈసందర్భంగా కార్యక్రమానికి సహకరించిన దాతలను అన్నదాన కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో కోటి అంజి, జ్వాలాపురం వేణు గోపాల్, కప్పల రవి, కప్పల సూరీ, బిల్లే శంకరయ్య, బిల్లే సూరీ, బిల్లే పోతులయ్య, బిల్లే వెంకట నారాయణ, మాతంగి రాము, సాకే కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న దృశ్యం

కదిరి అర్బన్: వెల్ఫేర్ అసిస్టెంట్లు మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందించారు. కాళసముద్రం గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ సురేంద్రాచారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం కదిరిలో మృతుని కుటుంబానికి రూ.1,36,460ను సత్యసాయి జిల్లా సోషల్ వెల్ఫేర్, ఎంపవర్‌మెంట్ ఆఫీసర్ శివరంగప్రసాద్, ఎంపీడీఓ అంజనప్ప మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కదిరి డివిజనల్ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న ఎంపీపీ వైవీ కౌసల్య

తనకల్లు: అందరి సహకారంతో మండలాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎంపీపీ వైవీ కౌసల్య పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని శాఖల అధికారులు ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సత్వరం పరిష్కరించాలన్నారు. వేసవి నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ముందు జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. తహసీల్దార్ శోభ సువర్ణమ్మ, ఎంఈఓలు లలితమ్మ, కళ్యాణీ, వైస్ ఎంపీపీ సానే రమణమ్మ, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సొప్పలమ్మ జాతర



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, అపర్ణారెడ్డి దంపతులు



జాతరకు వేల సంఖ్యలో హాజరైన వైఎస్సార్ సీపీ శ్రేణులు, ప్రజలు

- వేలాదిగా తరలివచ్చిన ప్రజలు

నల్లమాడ: ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి స్వగ్రామం నల్లసింగయ్యగారిపల్లిలో మంగళవారం ఎమ్మెల్యే దుద్దుకుంట, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామదేవత సొప్పలమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, దుద్దుకుంట అపర్ణారెడ్డి దంపతులు గ్రామస్తులతో కలిసి సొప్పలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పొట్టేళ్లు బలిచ్చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ విందు ఏర్పాటు చేశారు. హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త శాంతమ్మ, కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి హాజరయ్యారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, శ్రేణులు, ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. ఎమ్మెల్యే ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు దుద్దుకుంట వెంకట్రామిరెడ్డి, పద్మావతమ్మ, దుద్దుకుంట వాసుదేవరెడ్డి, దుద్దుకుంట కిషన్‌రెడ్డి, రాజేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

రామ్మోహన్‌రావు ఆశయాలు కొనసాగిద్దాం



రామ్మోహన్‌రావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పుట్టపర్తి టౌన్: నేషనల్ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపకుడు రామ్మోహన్‌రావు ఆశయాలు కొనసాగిద్దామని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. స్థానిక డిపో వద్ద రామ్మోహన్‌రావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కార్మికుల కోసం ఆయన చేసిన కృషి కొనియాడారు. యూనియన్ జోనల్ సెక్రటరీ శ్రీరాంనాయక్, రీజనల్ నాయకులు షబ్బీర్, డిపో చైర్మన్ గుంగులయ్య, నాయకులు కేశప్ప, అప్పిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, శివారెడ్డి , రవితేజ, శ్రీనివాసులు, గయాజ్, హరి, శ్రీనివాసులు, లక్ష్మీపతి, రాజేశ్వరమ్మ, రాజయ్య, బాబుప్రసాద్, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఖర్చు నమోదు తప్పనిసరి

పుట్టపర్తి అర్బన్: సార్వత్రిక ఎన్నికల్లో పార్టీల అభ్యర్థుల ఎన్నికల ఖర్చులను తప్పనిసరిగా నమోదు చేయాలని అధికారులకు ఆర్డీఓ భాగ్యరేఖ, మాస్టర్ ట్రైనర్ సూర్యనారాయణ ఆదేశించారు. మంగళవారం ఆర్డీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీం, వీడియో వీవింగ్ టీం, సర్వేలెన్స్‌టీం, స్టాటిక్ సర్వేలెన్స్ టీం, ఫ్లయింగ్ స్క్వాడ్, తదితర టీం సభ్యులు ఎన్నికలు ముగిసేంత వరకూ జాగ్రత్తగా విధులను నిర్వర్తించాలన్నారు. అభ్యర్థులు పాంప్లెట్ ప్రింటింగ్ నుంచి ఎన్నికలు పూర్తయ్యే వరకూ చేసే ప్రతి రూపాయి ఖర్చు నమోదు చేయాలన్నారు. మద్యం, డబ్బు తరలింపు, ఓటర్లకు పంచేందుకు తాయిలాలు తరలింపు ఉంటే సీజ్ చేయాలన్నారు. తహసీల్దార్లు వేణుగోపాల్, కళావతి, భారతి, నాగభూషణం, ఖాజాబీ, రమణారెడ్డి, వెంకటస్వామి, డీఏఓ మనోజ్‌కుమార్‌రెడ్డి, షేక్షావలి, డీటీ నరసింహులు పాల్గొన్నారు.

కీచక అధ్యాపకులపై చర్యలు తీసుకోండి

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి రూరల్ మండలంలోని ఓ కళాశాలలో ఇటీవల విద్యార్థినులపై అసభ్యకరంగా ప్రవర్తించిన కీచక అధ్యాపకులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు జేసీ అభిషేక్‌కుమార్‌కు, డీఆర్‌ఓ కొండయ్యను కోరారు. ఈమేరకు మంగళవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పవన్, సహాయ కార్యదర్శి అరుణ్ తదితరులు జేసీ అభిషేక్ కుమార్‌కు, ప్రగతి శీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర డీఆర్ కొండయ్యకు వినతిపత్రం అందజేశారు.

పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ

నల్లచెరువు: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా పల్స్‌పోలియో కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ తిప్పయ్య మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇళ్లకు వెళ్లి పోలియో చుక్కలు వేశారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీలోని క్షయ, కుష్టుకు సంబంధించిన రిజిస్టర్లను ల్యాబ్‌లోని రికార్డులను తనిఖీ చేశారు. వైద్యాధికారులు డాక్టర్ కల్పనారెడ్డి, అలేఖ్య, సీహెచ్‌ఓ రామచంద్రారెడ్డి, సూపర్‌వైజర్ సుధాకర్, లెప్రసీ అధికారి కుమార్‌రెడ్డి, హెచ్‌ఏ సూర్యనారాయణరెడ్డి ఉన్నారు.

జగనన్నను మరోసారి సీఎం చేసుకుందాం



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

నల్లచెరువు: సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా భావించి రాష్ట్రంలో జన రంజక పాలన సాగిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. యర్రగుంటపల్లిలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా సచివాలయ భవనం నిర్మించిన కాంట్రాక్టర్ మణికంఠ, ఇంజినీరింగ్ అసిస్టెంట్ రజితను అభినందించి పూలమాలలతో సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న తన పాదయాత్రలో ఇచ్చిన మాటకు ప్రకారం కుల మత, వర్గం, పార్టీ అనే భావం లేకుండా అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలను అందిస్తున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న సీఎం వైఎస్ జగన్‌కు రాష్ట్ర ప్రజలంతా మరోసారి అండగా ఉండాలన్నారు. ఎంపీపీ రమణారెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథనాయుడు, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ రాణెమ్మ, మండల కన్వీనర్ బట్టీ హైదర్‌వలి, రైతు విభాగం జిల్లా కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ జొన్నా సుజాత, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నాగభూషణ, డైరెక్టర్ ఆదిమూర్తి, నాయకులు కల్లిపల్లి శ్రీనివాసులు, మాధవరెడ్డి, డి.వెంకటరమణ, మంజునాథ, బావాఖాన్, సూర్యశేఖర్‌రెడ్డి,పోలం సిద్దారెడ్డి, శేషయ్య, చిన్నపల్లి హరి, హనుమంతురెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఎఫ్‌ఓఏ రాంకిషోర్‌రెడ్డి, ఖాసీం,చెన్నక్రిష్ణ, మాజీ సర్పంచు సుధాకర్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పల్స్‌పోలియో సిబ్బందికి భోజన వసతి

ధర్మవరం అర్బన్: పల్స్‌పోలియో విధుల్లో ఉన్న 300 మంది సిబ్బందికి మంగళవారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు భోజన వసతి కల్పించారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు నారాయణమూర్తి, జింకా చిన్నప్ప, మంజునాథ్, చంద్రశేఖర్, అన్నా లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహిద్దాం

బత్తలపల్లి: ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహిద్దామని తహసీల్దార్ శివశంకర్‌నాయక్, ఎంపీడీఓ శివనాగప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో బీఎల్‌ఓలతోనూ, సెక్టార్ ఆఫీసర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. సెక్టార్ ఆఫీసర్లు ఓబిరెడ్డి, నాగభవ్య, వరలక్ష్మీ, సూపర్‌వైజర్లు డాక్టర్ కెఎస్.లక్ష్మీనరసింహశర్మ, రామానుజమ్మ, హరికృష్ణ పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నిర్మూలించాలి

కనగానపల్లి: బాల్య వివాహాల నివారణ కోసం కృషి చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రశాంత్ పిలుపునిచ్చారు. కనగానపల్లిలో మంగళవారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. మహిళా చట్టాలు, బాల్య వివాహాలు, శిశు మరణాలపై అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు.

మహిళల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి

ధర్మవరం అర్బన్: మహిళలు, బాలికల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని శ్రామిక మహిళా కన్వీనర్ దిల్షాద్ పేర్కొన్నారు. పట్టణంలోని కొత్తపేట మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు, చిన్న పిల్లలపై లైంగిక దాడులు, హత్యలు జరుగుతున్నాయని, వాటిని నియంత్రించాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగార్జున, సీఐటీయూ మండలాధ్యక్షుడు ఆదినారాయణ, ఎస్ఎఫ్ఐ నేత అనిల్ పాల్గొన్నారు.

పరుష ఏర్పాట్ల పరిశీలన

ముదిగుబ్బ: సంకేపల్లి వద్ద జరిగే వీరనారాయణ స్వామి పరుష ఏర్పాట్లను ధర్మవరం డీఎస్పీ శ్రీనివాసులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులు ఇబ్బందులు పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని సీఐ యతీంద్రకు సూచించారు.

వేరుశనగ పొలాల పరిశీలన

ముదిగుబ్బ: మంగళమడక, రామస్వామి తండాల్లో మంగళవారం ఇండి గాఫ్ పొలం బడి పథకం ద్వారా సాగు చేసిన వేరుశనగ పొలాలను పర్యవేక్షణ అధికారి డాక్టర్ రవి, ఏఓ లక్ష్మి నరసింహులు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేసిన పొలాల నుంచి విత్తనాల నమూనాలను సేకరించారు. ఈ నమూనాలను సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ సంస్థకు పంపుతామన్నారు. ఏఈఓ షరీఫ్, ఎఫ్‌పీఓ మేనేజర్ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

కదిరి అర్బన్: ఆర్టీసీ డిపోలో ట్రిమ్మర్‌గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన శివయ్యను మంగళవారం ఎస్‌ఎంయూ నాయకులు ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు హరిమోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శివయ్య అంకితభావంతో విధులు నిర్వర్తించి, అందరి మన్ననలు పొందారని కొనియాడారు. కార్యక్రమంలో ఏపీఎస్‌జీఓ నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, బాషా, ఎస్వీ రమణ, బైరిశెట్టి, అశ్వత్థ రామయ్య, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

10న కంటి ఆపరేషన్ల శిబిరం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో ఈనెల 10న ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం నిర్వహించనున్నామని రోటరీక్లబ్ అధ్యక్షుడు జయసింహ, ఉపాధ్యక్షుడు నరేంద్రరెడ్డి తెలిపారు. స్థానిక సాంస్కృతిక మండలిలో మంగళవారం శిబిరం కరపత్రాలను విడుదల చేశారు.

కుట్టుమిషన్లు, వీల్‌చైర్ల పంపిణీ

కదిరి అర్బన్: స్థానిక ఎస్‌బీఐ కదిరి మెయిన్ బ్రాంచ్‌లో మంగళవారం మహిళా సాధికారికతలో భాగంగా కుట్టుమిషన్లు, దివ్యాంగుల వీల్ చైర్లను పంపిణీ చేశారు. బ్యాంక్ రీజనల్ మేనేజర్ వెంకటేశ్వరావు, మేనేజర్ శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.